# క్రీస్తు బోధనలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి

## .. ఎమ్మెల్యే ఆనందబాబు

భట్టిప్రోలు, పెన్ పవర్ ఫిబ్రవరి, 14:
ప్రతి ఒక్కరూ క్రీస్తు బోధనలను ఆచరించి సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు నక్క ఆనందబాబు అన్నారు.భట్టిప్రోలు మండలం, ఓలేరు గ్రామం(వెంకట రాజు నగర్)ఆర్.సి.యం సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన పునీత ప్రాన్సిస్ చెలివారి నూతన దేవాలయమును ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన క్రైస్తవ సోదరులకు అభినందనలు తెలియజేస్తూ,గ్రామ అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పరుచూరి భాస్కరరావు,ఓలేరు మాజీ సర్పంచ్ స్వామి పాదం,సంఘస్తులు పాల్గొన్నారు



పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
కృష్ణా జిల్లా । ఎన్.టి.ఆర్. జిల్లా । గుంటూరు జిల్లా । పల్నాడు జిల్లా । బాపట్ల జిల్లా

# విద్యతోపాటు ఆటలలో కూడా రాణించాలి





## -:అరికపూడి రమణ రావు

భట్టిప్రోలు, పెన్ పవర్ ఫిబ్రవరి,14:
విద్యతోపాటు ఆటలలో కూడా రాణించి దేశ ప్రతిష్టను ఇనుమడింప జేయాలని జాతీయ అర్జున మరియు ద్రోణాచార్య అవార్డు గ్రహీత(వాలీబాల్) ఇండియన్ వాలీబాల్ కోచ్,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ మాజీ సెక్రటరీ అరికపూడి రమణ రావు అన్నారు.మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో ని పూర్వ విద్యార్థులు స్వర్గీయ పులికొండ రాధాకృష్ణ గుప్తా, కొసన సుబ్బారావు (ఎన్ డి ఎస్) మెమోరియల్ రాష్ట్రస్థాయి వాలీబాల్ ఇన్విటేషన్ టోర్నమెంట్ ను శనివారం పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు పాఠశాల కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జునరావు అధ్యక్ష వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న అరికపూడి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఆటల పట్ల మక్కువ కనపడుతున్నదని, అందుకు తగిన విధంగా స్థానిక పాఠశాల పూర్వ విద్యార్థులు వెయ్య ప్రయాసలకు వచ్చి రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆర్గనైజింగ్ కమిటీకి అభినందనలు తెలియపరిచారు. అనంతరం ఆటల పోటీలను రమణ రావు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ముందుగా కృష్ణ గుంటూరు కు చెందిన మహిళా క్రీడాకారులు ఎగ్జిబిషన్ మ్యాచ్ నిర్వహించారు. అనంతరం గుంటూరు మరియు బాపట్ల జిల్లా జట్లు పోటీలో పాల్గొన్నారు. కమిటీ సెక్రటరీ వంగర శేషగిరిరావు మాట్లాడుతూ కృష్ణ, యన్ టి ఆర్,గుంటూరు, బాపట్ల,ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు చెందిన పురుషుల జట్లు పోటీలలో పాల్గొన్నారన్నారు. రాత్రి సమయంలో కూడా రెడ్ లైట్ ల తో ఆటలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ డిఎస్పి లు ఎం రవీంద్రనాథ ఠాగూర్, సయ్యద్ మక్బూల్, బాపట్ల జిల్లా వాలీబాల్ సెక్రటరీ షేక్ కరిముల్లా,లక్కరాజు లాలా,కరీంశెట్టి రెడ్డయ్య,అల్లాబక్షు, కరీంశెట్టి సుబ్బారావు, గార్యాల వెంకటేశ్వరరావు,గల్లా వెంకట శివ నాగేశ్వరరావు, పలు పాఠశాలల ఉపాధ్యాయులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# స్వర్ణాంధ్ర విజన్-2047కు బాటలు వేసిన బడ్జెట్ - ఎమ్మెల్యే గళ్లా మాధవి...

బపెన్ పవర్, గుంటూరు, ఫిబ్రవరి, 14.
అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బీసీలకు అధిక నిధులు కేటాయించడం పట్ల గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాలకు హాజరైన అనంతరం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ...ఏపీ బడ్జెట్ రాష్ట్ర ప్రజలందరికీ మేలు చేసే విధంగా రూపుదిద్దుకుందని, గత ప్రభుత్వం బీసీలను విస్మరించిందని, ప్రస్తుత ప్రభుత్వం అన్ని ప్రాంతాలను సమాన దృష్టితో చూస్తోందని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు సమగ్ర అభివృద్ధి సాధించాలనే సంకల్పంతో బడ్జెట్ రూపొందించామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.రాష్ట్రానికి విభజనతో జరిగిన నష్టంతో పాటు గత ప్రభుత్వ పాలన వల్ల ఆర్థిక విధ్వంసం చోటుచేసుకుందని పేర్కొంటూ, ఆ పరిస్థితులను సరిదిద్దడానికి రెండేళ్ల సమయం సరిపోదని చెప్పారు. అయినప్పటికీ రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు కృషి చేశామని, స్వర్ణాంధ్ర విజన్-2047" లక్ష్యంతో 2025 బడ్జెట్ ప్రవేశపెట్టామని, 2024లో ప్రవేశపెట్టిన బడ్జెట్ గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దే దిశగా ఉండగా, ఈసారి భవిష్యత్ అభివృద్ధికి బాటలు వేస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఏపీ అభివృద్ధికి ఈ బడ్జెట్ దోహదపడుతుందని, "హెల్తీ-వెల్తీ-హ్యాపీ స్టేట్" లక్ష్యం సఫలీకృతమవుతుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారం అత్యంత అద్భుతంగా ఉందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ బడ్జెట్ స్వర్ణాంధ్రప్రదేశ్‌కు నాంది పలికే దిశగా రూపుదిద్దుకుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.



# చిలకలూరిపేటలో రోడ్డు ఆక్రమణల పర్వం

## -చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు!

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఫిబ్రవరి 14 :
చిలకలూరిపేట : పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చేపట్టిన చర్యలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. నరసరావుపేట సెంటర్ నుండి రిజిస్టర్ ఆఫీస్ వరకు ప్రధాన రహదారిపై ఆక్రమణలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు నామమాత్రంగా మార్కింగ్ వేసి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**మార్కింగ్ బోర్డుల ధ్వంసం.. అడిగే వారే లేరా?**

రోడ్డు విస్తరణలో భాగంగా మరియు ఆక్రమణలను గుర్తించేందుకు అధికారులు ఏర్పాటు చేసిన బోర్డులను కొందరు విరగ్గొడుతున్నారు. రిజిస్టర్ ఆఫీస్ వెళ్లే దారిలో ఏర్పాటు చేసిన సూచిక బోర్డులను సైతం పక్కకు తొలగించి, తమ వ్యాపారాలకు అడ్డుగా ఉన్నాయనే సాకుతో ధ్వంసం చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ఇంత జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ విభాగం కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం.

**మార్కింగ్ మార్చేస్తున్న 'ప్రైవేట్' తెలివితేటలు**

కొన్ని దుకాణాల ముందు పరిస్థితి మరీ దారుణంగా ఉంది. టౌన్ ప్లానింగ్ అధికారులు వేసిన అసలు మార్కింగ్‌ను కొందరు రాత్రికి రాత్రే తుడిచివేసి, తమకు అనుకూలంగా రోడ్డు వైపునకు జరిపి కొత్త మార్కింగ్ వేసుకుంటున్నారు.తనిఖీల సమయంలో తప్పించుకుని, ఆ తర్వాత యథావిధిగా ఆక్రమణలు కొనసాగించడం.


**తూతూ మంత్రంగా తనిఖీలు.. ప్రజల ఆగ్రహం**

టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయకుండా, కేవలం కార్యాలయాలకే పరిమితమవుతున్నారని పట్టణ ప్రజలు మండిపడుతున్నారు. అధికారులు వచ్చి వెళ్ళిన కొద్దిసేపటికే మళ్ళీ ఆక్రమణలు మొదలవుతుండటంతో, వారి తనిఖీలు కేవలం 'తూతూ మంత్రం'లా సాగుతున్నాయని విమర్శిస్తున్నారు

నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరించి, భారీగా చలానా విధిస్తే తప్ప ఈ పరిస్థితి మారదు. కేవలం హెచ్చరికలతో సరిపెట్టకుండా చర్యలు తీసుకోవాలి." స్థానిక ప్రజల విన్నపం.

**చలానాల విధింపే మార్గం**

కేవలం మార్కింగ్ ఇచ్చి వదిలేయకుండా, ప్రభుత్వ ఆస్తులను (బోర్డులను) ధ్వంసం చేసిన వారిపై మరియు మార్కింగ్‌ను మార్చిన వారిపై భారీ జరిమానాలు విధిస్తేనే రహదారులు ఆక్రమణల నుండి విముక్తి పొందుతాయని, అప్పుడే ట్రాఫిక్ కష్టాలు తీరుతాయని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు



# జీడిఎస్ సమ్మేళనం విజయవంతానికి చర్యలు

## -కేంద్రమంత్రి సింధియా 22న గుంటూరుకు మంత్రి పెమ్మసాని

బ పెన్ పవర్, గుంటూరు, ఫిబ్రవరి 14:
జీడిఎస్ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమిమ్ అన్సారీయా అధికారులకు సూచించారు. సమ్మేళన ఏర్పాట్లపై శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మరియు ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సైండియా ఈ నెల 22న గుంటూరుకు రానున్నట్లు మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. కార్యక్రమంలో భాగంగా భారత్ నెట్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన నిధుల అంశంపై ముఖ్యమంత్రితో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకోనున్నట్లు తెలిపారు.పోస్టల్ శాఖ అభివృద్ధిని ప్రజలకు తెలియజేయడంతో పాటు, విశిష్ట సేవలు అందించిన పోస్టల్ ఉద్యోగులను సత్కరించనున్నామని మంత్రి పెమ్మసాని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 9 వేల మంది పోస్టల్ ఉద్యోగులు ఈ సమ్మేళనానికి హాజరవుతారని పేర్కొన్నారు.మూడు గ్రామాలను కలిపి "సమృద్ధి విలేజ్" పేరుతో పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా చేబ్రోలు మండలంలోని నారాకోడూరు గ్రామాన్ని ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ద్వారా గ్రామానికి ఆధునిక సదుపాయాలు, అదనపు వైద్య సేవలు, కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత సేవలు అందించే అవకాశాలు ఉంటాయని వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అసుతోష్ శ్రీ వాత్సవ, డీఆర్వో ఖాజావలి, సీపీఎంజీ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు



# ఎమ్మెల్యే నశీర్ అహ్మద్ జన్మదిన వేడుకలు..


## -రాచకొండ లక్ష్మయ్య..

బపెన్ పవర్, గుంటూరు, ఫిబ్రవరి, 14.
శ్రీనగర్ 7/7 మా కార్యాలయం దగ్గర గంగా నిర్వహించడం జరిగినది కార్యక్రమానికి ముఖ్య నాయకులు 51 వ డివిజన్ కార్పొరేటర్ ముప్పవరపు భారతి 51 డివిజన్ ప్రెసిడెంట్ బొంతల సాయి తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గం అన్ని అన్ని డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుంది గత ప్రభుత్వం లో అభివృద్ధి కుంటుపడింది ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి సైటు కాలువ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మూడు వంతులు దగ్గర నందివెల్ రోడ్డు వంతెన ఇలా అనేక రకాలుగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పంతో గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు కృషి చేస్తున్నారు అలాంటి నాయకుడు ఈరోజు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ రారన్న రోజుల్లో మరిన్ని పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నాను. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు డివిజన్ కార్యదర్శి మాధవరావు 51 డివిజన్ బిజెపి అధ్యక్షులు లక్ష్మణరావు జనసేన అధ్యక్షులు గాజుల రమేష్ 39వ బూతు ఇన్చార్జి కోటపాటి ప్రభాకర్ 20వ బూత్ ఇన్చార్జి గట్టి పార్టీ బాబు చామంతి బాబు డివిజన్ సెక్రెటరీ రాచకొండ నారాయణ దోసకాయలపాట అర్జున్ రావు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బాలయ్య పలువురు నాయకులు పాల్గొన్నారు



01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# చిలకలూరిపేటలో సిగరెట్ల ధరల దందా




## సరఫరా గొలుసులో ఎక్కడ గందరగోళం?-నష్టపోతున్నది సామాన్య వినియోగదారుడే

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఫిబ్రవరి 14 :
చిలకలూరిపేట: పట్టణంలో సిగరెట్ల విక్రయాలపై నెలకొన్న పరిస్థితి అనేక ప్రశ్నలకు దారి తీస్తోంది. ఎం ఆర్ పి మార్పుల పేరిట అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో, అసలు ధరల పెంపు సరఫరా గొలుసులోఎక్కడ ప్రారంభమవుతోంది? అన్న అంశంపై స్పష్టత లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది.స్థానిక రిటైల్ వ్యాపారుల వాదన ప్రకారం, హోల్‌సేల్ స్థాయిలోనే ప్యాకెట్‌కు ఎం ఆర్ పి కంటే ఎక్కువ రేట్లు వసూలు చేస్తున్నారని చెబుతున్నారు. “మాకు వచ్చిన ధర ఇదే. మేము కూడా కొంత లాభం కలిపి అమ్మక తప్పదు. ఇష్టమైతే కొనండి, లేదంటే మాకు సంబంధం లేదు,” అంటూ హోల్‌సేల్ వ్యాపారులు సమాధానం ఇస్తున్నారని పలువురు చిన్న కిరాణా దుకాణదారులు పేర్కొన్నారు.
సిగరెట్లు వంటి వేగంగా తిరిగే వస్తువులు లేకపోతే కస్టమర్లు ఇతర దుకాణాలకు వెళ్లే ప్రమాదం ఉండటంతో, రిటైలర్లు పెరిగిన రేట్లకే సరుకును కొనుగోలు చేయక తప్పడం లేదని వారు తెలిపారు.
అనంతరం తమకు మిగిలే స్వల్ప లాభాన్ని కలిపి వినియోగదారునికి విక్రయించడం జరుగుతోందని వెల్లడించారు. ఈ విధంగా చివరకు అదనపు భారం సామాన్య ప్రజలపైనే పడుతోంది.ఇదిలా ఉండగా, కొంతమంది హోల్‌సేల్ వ్యాపారులు భారీ స్థాయిలో స్టాక్ కొనుగోలు చేసి నిల్వ చేస్తున్నారన్న సమాచారం కూడా వినిపిస్తోంది. కోట్ల రూపాయల లావాదేవీలు జరుగుతున్న నేపథ్యంలో ఈ కొనుగోళ్లు చట్టబద్ధ బిల్లులతోనే జరిగాయా? పన్నుల చెల్లింపులు సక్రమంగా ఉన్నాయా? అన్న అంశాలపై సంబంధిత శాఖలు సమగ్ర సమీక్ష చేపట్టాల్సిన అవసరం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.

**సిగరెట్ల సరఫరా వ్యవస్థ**

సాధారణంగా తయారీదారు నుంచి డిస్ట్రిబ్యూటర్, అక్కడి నుంచి హోల్‌సేలర్, అనంతరం రిటైలర్ దశల్లో కొనసాగుతుంది. ఈ గొలుసులో అధికారికంగా ప్రకటించని ధరల మార్పులు చోటుచేసుకుంటే, అది పర్యవేక్షణ యంత్రాంగం దృష్టికి వెళ్లాలి. ఎంఆర్పీ కంటే అధిక ధరలకు విక్రయం జరగడం చట్టపరంగా అనుమతించబడదు.
ప్రస్తుతం “బాధ్యత ఎవరిది?” అన్న ప్రశ్నకు స్పష్టమైన సమాధానం లేకపోవడం మార్కెట్లో అనిశ్చితి పెంచుతోంది. లీగల్ మెట్రాలజీ శాఖ ఎంఆర్పీ అమలుపై తనిఖీలు చేపట్టాలి. జీఎస్టీ విభాగం భారీ లావాదేవీలను సమీక్షించాలి. రెవెన్యూ మరియు సివిల్ సప్లైస్ యంత్రాంగం గోదాముల స్టాక్ వివరాలను పరిశీలించాలి. సమన్వయంతో చర్యలు తీసుకున్నప్పుడే వాస్తవ పరిస్థితి వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

**కోట్ల రూపాయల వ్యాపారం**

సాగుతుంటే లాభాలు కొందరికి చేరుతున్నాయేమో గానీ, అదనపు వసూళ్ల భారం మాత్రం వినియోగదారుడే భరిస్తున్నాడు. ప్రజల ప్రయోజనాల దృష్ట్యా సంబంధిత శాఖలు తక్షణ విచారణ చేపట్టి సరఫరా గొలుసులోని అసమానతలను సరిదిద్దాలని స్థానికులు కోరుతున్నారు.
చిలకలూరిపేటలో నెలకొన్న ఈ పరిస్థితి కేవలం స్థానిక సమస్యగానే మిగిలిపోతుందా? లేక విస్తృత స్థాయిలో ఉన్న ధోరణికి సూచనా? అన్నది అధికారుల చర్యలపైనే ఆధారపడి ఉంది.

# ఉషు అసోసియేషన్ పల్నాడు జిల్లా సర్వసభ్య కమిటీ సమావేశం




చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఫిబ్రవరి 14 :
చిలకలూరిపేట : పట్టణంలోని స్థానిక రజక కమ్యూనిటీ హాల్‌లో ఉషు అసోసియేషన్ పల్నాడు జిల్లా సర్వసభ్య కమిటీ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశాన్ని పల్నాడు జిల్లా సెక్రటరీ బత్తుల విక్రమ్ ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉషు అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. ఆదిశేషు, రాష్ట్ర జనరల్ సెక్రటరీ బండి నరసింహారావు, ఎన్ఐఎస్ కోచ్ సాయి మోహన్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర జనరల్ సెక్రటరీ బండి నరసింహారావు మాట్లాడుతూ, స్పోర్ట్స్ అథారిటీ ద్వారా ప్రభుత్వం ఉషు క్రీడను ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో, జిల్లాస్థాయిలో క్రీడాభివృద్ధికి సమగ్ర కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలంటే స్థానిక స్థాయిలో శిక్షణా శిబిరాలు, పోటీలు నిర్వహించడం కీలకమని సూచించారు.
రాష్ట్ర అధ్యక్షుడు ఎం. ఆదిశేషు మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో అన్ని జిల్లాలకు తమ వంతు సహకారం అందజేస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి జిల్లాలో ఉషు క్రీడను అభివృద్ధి పరచే దిశగా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. స్థానికంగా ఉషు శిక్షణా అకాడమీలను నిర్వహిస్తున్న వారిని అభినందించారు.
పల్నాడు జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సురేష్ మాట్లాడుతూ, రాష్ట్ర పెద్దల సూచనల మేరకు జిల్లా స్థాయిలో క్రీడాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. తమను ఈ క్రీడలో భాగస్వాములుగా చేసి అభివృద్ధికి దోహదపడుతున్న రాష్ట్ర జనరల్ సెక్రటరీ బండి నరసింహారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ సమావేశంలో పల్నాడు జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎస్.కే. దరియా వలి, జాయింట్ సెక్రటరీ పి. నాగరాజు, గౌరవ సలహాదారులు కే. బ్రహ్మయ్య, కె. ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఎస్.కె. రబ్బాని, పి. సాకేత్, ఎం. సుధీర్, ఎస్.కె. కమురుద్దీన్, బి. అభి తదితరులు పాల్గొన్నారు



# వాహనదారులకు వాహన పత్రాలు తప్పనిసరి.

## -చందోలు ఎస్ఐ శివకుమార్.

పిట్టలవాని పాలెం పెన్ పవర్ న్యూస్.
బాపట్ల జిల్లా ఎస్పీ గారి ఉత్తర్వులు మేరకు బాపట్ల డిఎస్పి గారు మరియు బాపట్ల రూరల్ సర్కిల్ సిఐ గారి ఆదేశాల ప్రకారం చీస 216 రహదారిపై బైక్ నడిపేటువంటి వ్యక్తి హెల్మెట్లను ధరించి వాహనాలను నడపాలని మరియు హెల్మెట్ యొక్క ఉపయోగాలను తెలియపరచి, వాహనాల యొక్క పత్రాలను తనిఖీ చేస్తూ సరియైన పత్రాలు లేని వాహనదారులకు చలానాలు విధించుచూ, వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను వాహనదారులకు వివరించుచున్న చందోలు ఎస్సై మర్రి వెంకట శివకుమార్ గారు పోలీసు సిబ్బంది, హైవే పెట్రోలింగ్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## చల్లపల్లి మండలం లక్ష్మీపురం గ్రామ పంచాయతీ లక్ష్మీపురం గ్రామంలో

# గుంపులు గుంపుగా కోతుల బెడద

## -ఇండ్లలో నుంచి బయటకెళ్లేందుకు జంకుతున్న గ్రామ ప్రజలు

పెన్ పవర్ చల్లపల్లిఫిబ్రవరి 14
లక్ష్మీపురం గ్రామంలో కోతుల వందల సంఖ్యల్లో గుంపులు.. బయటకెళ్లేందుకు జంకుతున్న జనాలు
లవకుశులు నడయాడిన నేల వాల్మీకిల వానరసేనలు బీభత్సం సృష్టిస్తున్నాయి. అని అనుకోవాలి ఒకటికాదు రెండు కాదు ఏకంగా వందల సంఖ్యలో కోతులు ఇక్కడి ప్రజలను హడలెత్తిపోయేలా చేస్తున్నాయి స్థానికుల ఇళ్లలోకి చొరబడి గృహోపకరణాలు చిందరవందర చేస్తున్నాయి. పంట పొలాలను ధ్వంసం చేస్తున్నాయి. తాజాగా రెండు కోతుల గుంపుల మధ్య జరిగిన భీకర యుద్ధం లక్ష్మీపురం ఊరి ప్రజలందరూ ఉలిక్కిపడిలే చేసింది.లక్ష్మీపురం గ్రామపంచాయతీ పరిధిలో వానరసేనలు చుట్టుముట్టాయి.. ఎక్కడెక్కడి నుండో వచ్చిన వానరాలు ఊరంతా ఉలిక్కిపడేలా చేస్తున్నాయి. వేలాది కోతులతో సంఖ్య ఇక్కడ పరిస్థితులు కిష్కింధకాండలా మారిపోయాయి. తాజాగా గ్రామంలో రెండు కోతుల గుంపుల మధ్య జరిగిన గొడవ.. ఊరి ప్రజలనంతా వనికిపోయేలా చేసింది. గ్రామంలో ఒకేసారి వందలాదిగా కోతులు ఎదురుపడడంతో రెండు గ్రూపుల మధ్య చిన్నపాటి యుద్ధమే జరిగింది. ఈ దాడిలో రెండు గ్రూపుల కోతులు పరస్పరం రక్కుకొని రక్తాలు వచ్చేలా బీభత్సం సృష్టించాయి.. కోతుల మధ్య ఈ భీకర యుద్ధాలన్ని చూసిన జనాలు ఒక్కసారిగా షాక్ అయ్యారు. దీంతో జనాలంతా ఇళ్లలోకి పరుగులు పెట్టారు.కోతుల సంచారంతో జనాలు మొత్తం హడలెత్తిపోతున్నారు. బయటకు వెళ్తే ఏ కోతి దాడి చేస్తుందోననే భయంతో ఇళ్లలోంచి బయటకు రావాలంటేనే భయపడిపోతున్నారు. పిల్లలు, పెద్దలు ఒంటరిగా రోడ్డు పై వెళ్ళాలంటే వణికిపోతున్నారు. ముఖ్యంగా కిరాణా దుకాణాలు వ్యాపారులు కోతుల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ వానరాలు కేవలం ఇళ్లపై దాడి చేయడమే కాకుండా గ్రామంలోని



పొలాలను కూడా ధ్వంసం చేస్తున్నాయి. దీంతో ఈ కోతుల బెడద నుంచి తమను రక్షించాలని స్థానికులు అధికారులను వేడుకుంటున్నారు.

# ఓ అండ్ ఎం పనులకు కమిటీ ఆమోదం



భట్టిప్రోలు పెన్ పవర్ ఫిబ్రవరి, 14:
భట్టిప్రోలు మండలం వెల్లటూరు ఇరిగేషన్ కార్యాలయంలో శనివారం 243, భట్టిప్రోలు సాగునీటి సంఘం సమావేశం సాగునీటి సంఘం అధ్యక్షుని అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రానున్న ఆర్థిక సంవత్సరంలో చేపట్టవలసిన పనులను సాగునీటి సంఘం సభ్యులు చర్చించి,ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తీర్మానించారు.అదే విధంగా అద్దేపల్లి ట్యాంక్ సప్లై ఛానల్ (ఏ టి ఎస్)కు సక్రమంగా సాగునీరు అందటం లేదని అందుకుగాను ఏ టి ఎస్ ఛానల్ హెడ్ స్లూయిజ్ కు దిగువన,.వెల్లటూరు ఛానల్ కు గేట్ వాల్ ఏర్పాటు చేయాలని పలువురు సభ్యులు సూచించారు.ఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖ ఎఇ సువర్చల,ఎర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు, డొక్కు శ్రీనివాసరావు, కుంచె వెంకటేశ్వరరావు, పోలన వెంకటరమణ, కాట్రగడ్డ నాగమల్లేశ్వరరావు,ఆ దిన బసవ పున్నయ్య, నాంచారయ్య, వెల్లటూరు లాకు ఐసి అసిస్టెంట్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష

**బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సమేతంగా**

**ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం దర్శనం**

శ్రీకాళహస్తి ,పెన్ పవర్, ఫిబ్రవరి ,14 :
శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 14: మండలంలోని తొండమాన్‌పురంలో వెలసిన ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంను స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి శనివారం దర్శించుకున్నారు. ఈ ఆలయం తిరుమల తిరుపతి దేవస్థానాలుకు అనుబంధ దేవాలయంగా ప్రసిద్ధి చెందింది.
ఈ సందర్భంగా త్వరలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఆలయ అధికారులు, స్థానికులతో ఎమ్మెల్యే సమీక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉత్సవాలు సజావుగా నిర్వహించాలని అధికారులను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, పూజారులు, స్థానికులు పాల్గొన్నారు.ఈ దర్శన కార్యక్రమం శ్రీకాళహస్తి పరిధిలో విశేషంగా జరిగింది



